## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18-12-2017.**

## <u>గంజాయి కేసులో నిందితునకు జైలుశిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016వ సంవత్సరంలో **క్రైం.నెం.50/2016 సెక్షన్ 8 (సి) మరియు 20 (బి) (2) ఆఫ్ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ 1985** కేసులో నిందితుడైన చిలకలూరి పేటకు చెందిన బత్తుల రమేష్ (44)కు ఈ రోజు అనగా ది.18.12.2017న మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు వారు నిందితునకు 7 సంవత్సరముల జైలు శిక్ష మరియు రూ.75 వేలు జరిమాన విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల తారాపేట గూడ్స్ షెడ్డువద్ద పై నిందితుడు 10 కేజీల గంజాయి మరియు కొంత గంజాయి అమ్మగా వచ్చిన రూ.28,350ల నగదును కలిగి ఉండగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీ ఎన్.ఎల్.వి. మోహన్ కుమార్ గారికి రాబడిన సమాచారంపై వెళ్ళి నిందితుడిని అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

న్యాయవిచారణలో నిందితుడైన్ చిలకలూరి పేటకు చెందిన బత్తుల రమేష్ (44)పై నేరం రుజువైనందున, ఈ కేసులో సి.యమ్.ఎస్ సహకారంతో, ముద్దాయికి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ.వి.రవీంద్రబాబు గారు ఈ రోజు అనగా ది.18.12.2017న నిందితునకు 7 సంవత్సరముల జైలు శిక్ష మరియు రూ.75 వేలు జరిమాన విదించడం జరిగింది.

---xx---